# ఎవరిది పిచ్చి?

"ఏయ్! ప్రసాద్!"

"ఓ, నువ్వా, రామూ, ఏం కన పడటంలేదే? శలవుల్లో వూళ్ళోలేవా యేం?"

"మా మేనమామగారి వూరు వెళ్ళానులే. రెండు రోజులైంది వచ్చి. నీ దర్శనం కోసమే ఎదురుచూస్తున్నా".

"ఏం? యేమిటి విశేషం?"

"పార్కుకు పద. చెప్పుకొందాము".

*   *   *   *

"నే వెళ్ళినవూరు యేమంత పెద్దదీకాదు. చిన్నదీ కాదు. ఇప్పుడిప్పుడే బస్తీగా మారబోతున్న పల్లెటూరు. నీకు తెలుసుగా మామ ఆ వూరు కరణం. పిత్రార్జితం వుండి కాబట్టి, ఆ కరణీకం చూచుకుంటూ కాలుమీద కాలు వేసుకొని వచ్చేపోయేవార్ని విమర్శించేందుకు తగిన అవకాశాన్ని వెతుక్కుంటూ వుంటాడు. ఆ వూళ్లో పెద్దలనిపించుకునేవాళ్ళందరూ రోజూ ఆయనింటికి జేరి బాతాఖానీ వేసుకుంటూ వుంటారు.

నే వెళ్లిన మర్నాడు వాళ్లు అందరూ చేరి ఈ కబుర్లూ, ఆ కబుర్లూ 'చెప్పుకుంటూ వుంటే ఒక చేత్తో గొడుగూ, మరొక చేత్తో ఏదో పుస్తకాలకట్టా తీసుకొని ఒకాయన వచ్చాడు. ఆయన రావటం రావటం మా మామయ్యతో

'నమస్కారమండీ. మీతో పనుండి వచ్చాను.'

'ఎవరూ? గోపాలంగారా! అబ్బో ఇదేమిటండోయ్. ఇటు దయచేశారు'

'మీతో పనుండి వచ్చానండీ......ఆర్థికంగా ఇబ్బందుల్లో వున్నవారికి, స్వంత భూమీ, ఇల్లూ లేని వారికి ఏదో అప్పు లిస్తామని కాగితా లొచ్చాయి. ఆ సహాయం పొందదగియున్నట్లు గ్రామాధికారి యోగ్యతాపత్రం కావాలట. కాబట్టి దయచేసి మీరీ సహాయం చేసిపెట్టాలి.

"అబ్బే. ఇటువంటి కాగితా లివ్వటం నా కలవాటు లేదుసుమండీ. ఏమో, నా సంతకాన్ని అడ్డమైనవాళ్ల పనులకీ వుపయోగించటం నా కిష్టంలేదు. నేనీ పనిచేయలేను."

"అదేమిటండీ! సుబ్బయ్యగారూ, మీరే ఇట్లా అంటే ఎట్లా? గ్రామాధికారాన్ని వహిస్తూ ఈ మాత్రం సహాయం చేయటానికే ఈ విధంగా మాట్లాడుతారేమండీ? అయినా అందరికి మల్లే నే నేమీ లేనిపోని పత్రాలు పుట్టించమనలేదే. నా స్థితిగతులన్నీ మీకు తెలుసాయె. అదే కాగితంమీద వ్రాసిస్తే మునిగే దేముందండి. అయినా తమ రెంతమంది కెన్నెన్ని విధాల సహాయం చేయటంలేదు? తలుచుకుంటే నాకుమాత్రం చెయ్యలేరా?"

"అబ్బే, చేయలేనులెండి" అని ఆయన తన వాగ్ధోరిణిలో పడ్డాడు. పాపమా మనిషి యెంత బాధపడ్డాడో! ప్రసాద్! అప్పుడు చూసినవాళ్ళకి మాత్రమే అది తెలుస్తుంది. కాని ఆయన మారు మాట్లాడకుండా వెళ్లిపోయాడు. ఆయన మెట్లు దిగాడో లేదో "వచ్చాడు 'పిచ్చాడు' ఈనాటికి మన చేతుల్లోకి వచ్చాడు" "అయినా ఒక వూళ్ళో వున్న తరువాత ఒకరితో ఒకరికి పనులుంటాయని ముందర తెలియదూ,

"జూరు"

పిచ్చాడు!" అనే మాటలు ఆ పెద్దల నోళ్ల నుండి రావటం నాకు వినపడ్డాయి. అయినా నా కంతకుపూర్వపు సందర్భాలు తెలియనందున అప్పటికి మాట్లాడ కూరుకున్నాను.

ఆ రాత్రి భోజనాలైనతరువాత మా మామా, నేనూ వాకిట్లో మంచా లేసుకొని పడుకొన్నాము. అదేసమయమని నేను "అయితే, మామా ప్రొద్దునవచ్చింది ఎవరు? ఏమిటి? ఎప్పుడూ, ఎక్కడా లేంది పాపమాయనదగ్గర నీ సంతకాని కంత విలువిచ్చావేమిటి?" అని అడిగాను.

దాంతో మా మామ "వాడా! వాడొక పిచ్చాడు. 'బతకలేక బడిపంతు లుద్యోగ్యం" చేస్తున్నా ఏమిటో నిక్కుకుపోతాడు. ఇన్నాళ్ళపట్టి ఎదురులేని మా మాటకీ నాడు ఈ చచ్చువెధవ యెదురు చెపుతున్నాడు. మేం తలుచుకుంటే అతడెంతో ఇక తెలుస్తుందిలే వాడికి" అన్నాడు. "అయితే మామయ్యా! ఆయనకి నిజంగా ఆస్తేమీ లేదా?" అని అడిగాను.

"అబ్బే, ఆస్తి ఏమిటి? ఎవరన్నా తీసుకుంటే తలే తాకట్టుకు ఇచ్చే స్థితిలో నున్నాడు. అయినా 'మింగ మెతుకులు లేవు మీసాలకు సంపెంగనూనె లంటారు' ఈ బాపతునే. ఈపూటకుంటే మాపిటికుండదు. ఏమిటి? ఆదర్శాలట! ఆదర్శాలు. ఊరిలోని పెద్దలము అంతా ఒకదారిని పోతే తానింకో దారిని పోతాడు. నెమ్మది నెమ్మదిగా చూస్తాడుగా ఫలితము" అన్నాడు. దాంతో కుతూహలం మరీ ఎక్కువై అసలు విషయం చెప్పమన్నా.

"ఆ పిచ్చాడు ఇక్కడికొచ్చి రెండేళ్లు అవుతుంది. ఈయన వచ్చి నేడే స్కూల్లో హెడ్‌మాస్టరు మామూలుగానే శెక్రటరీగా రబ్బాయినీ వాళ్లనీ (తప్పినా) ప్యాసుచేయబోతే వీలులేదంటే వీలులేదని, పెద్ద హంగమాచేసి ఆపుచేయించాడు. తరువాత నాతోకూడా ఒకటి రెండుసార్లు మొరటుగా ప్రవర్తించాడు. నేనేమో చెయ్యరాని పనులు చేస్తున్నానట. లేనిపోని యోగ్యత నాపాదించి యోగ్యతాపత్రా లిస్తున్నానట. అయినా ఒరే, నువ్వే చెప్పు నేను కరణాన్నయ్యుండి శెక్రటరీగారమ్మాయికి స్కాలర్‌షిప్పుకోసం పద్దనిమి


## బిడ్డల అజీర్ణమా?

**GRIPE LIX** తృటిలో వారి కడుపునొప్పి, వాంతి, భేదులు, ఉబ్బరము, జ్వరము, దగ్గు, ఈడ్పులు మొదలగు వాని నెల్ల హరించి, వారికి హాయి, మీకు ఆనందము గూర్చును. ఏమరకండి. ఈదివ్య



గ్రైపెలిక్స్

మృతము, బిడ్డల ఆరోగ్యము కాపాడుచు వ్యబలవంతుల గావించుటలో శ్రేష్ఠమైనది.

*Mfrs*· Synthetic Medical Products.
Madras 10.— Ongole.
*Stockists* : Standard Drug & Chemicals,
131, Nainiappa Naik St., Madras.

దేశ్లుంటే పదహారేళ్ళని వేయటం కూడా పెద్ద తప్పేనా? ఈ వెధవ అది తగదని నాకు చెప్పొచ్చాడు. తరువా తొకసారి నలుగురి పెద్దమనుష్యుల్లో ఏదో రిక్షావాణ్ణి కొట్టా వని-నాతో సూటిగా 'నీదే తప్పు. ఇంకెప్పుడూ తొందరపడబోకండి' అంటాడు? పిల్లొచ్చి గుడ్డును వెక్కిరించిందట. అని ఇంకా ఏవేవో చాలా చెప్పాడు. చివరికి ఎందులో చూచినా నాకు పాప మా ఉపాధ్యాయుని తప్పేమీ కనపడటం లేదు. న్యాయంగా వుండా లంటాడులాగుంది. అంతే చివరికి ఆవూరి పెద్దలనబడేవాళ్ళంతా ఆయనమీద కత్తికట్టి రోడ్డుమీద నుండి వెడుతుంటే "పిచ్చాడు" అని అని పించీ అనేకవిధాలుగా గోలచేశారట.

ఆయన మాత్రము తనతో యెవరైనా ఈ విషయాలు ప్రస్తావిస్తే "ఆ, ఏదో, పిచ్చాళ్లు ఇప్పుడేదో ఈ విధంగా ప్రవర్తించి బాగుపుందా మనుకుంటున్నారు గాని, నిజంగా అదే వారి పతనానికి దారితీస్తుందని తెలియదు, పిచ్చివాళ్లు" అంటాడు.

'ఇప్పుడు నాకొక అనుమాన మొచ్చింది అతన్ని కాదన్న ఆ వూరివాళ్లది పిచ్చా? వాళ్లని కాదన్న అతనిది పిచ్చా?' అని నేనంటే

"వాళ్ళ విషయం అటుంచి ముందు నీది పిచ్చి. విషయం అరటిపండు వొలిచి పెట్టినట్లుగా వుంటే ఇంకా అడుగుతావేమిటి? న్యాయంకోసం పోట్లాడేవాడ్ని పిచ్చివాడ్నిగా జమకట్టటం లోకానికి కొత్తా" అన్న ప్రసాద్ మాటలు నాకు నిజమే ననిపించాయి.

---

# ఉద్యోగి

(11-వ పేజీ తరువాయి)

సర్దుతుంటే కాంతకు మూర్తి పెట్టెలో ఉద్యోగానికి మూర్తి పెట్టుకున్న రాజీనామా కాగితం కన్పించింది. రాజీనామా? కారణం?

భర్తరాకకై ఆ నాడు ఎదురుచూసీ చూసీ కండ్లు చిల్లులు పడ్డాయి కాంతకు. భర్త వచ్చీరావడంతోటే తన సంశయాలను గురించి ప్రశ్నల వర్షం కురిపించింది.

కాంత వెళ్ళిన రోజుకు రెండు రోజులకు పూర్వం సుబ్బయ్యవద్ద లంచం పుచ్చుకుని కాంత కోరికలను మూర్తి తీర్చినట్లు, సుబ్బయ్య పని పూర్తయిన తరువాత మూర్తి లంచగొండిఅని ప్రచారం మొదలు పెట్టి నట్లు, చివరకు ఆ జిల్లానుండి శాసన సభకు జరిగిన బై ఎలక్షన్ సందర్భంలో ఏర్పరుపబడిన బహిరంగ సభలో ఆఫీసర్ల లంచగొండితనం గూర్చి మాట్లాడుతూ సుబ్బయ్య తన్ని గనుక శాసనసభకు పంపిస్తే లంచగొండి ఉద్యోగులను బర్తరఫ్ చేయిస్తానని, ముందుగా మూర్తిని చేయిస్తానని సవాల్ చేసినట్లు, మూర్తి సుబ్బయ్యకు ప్రజల్లోను, మంత్రుల్లోనుగల పలుకుబడినిచూసి భయపడి సుబ్బయ్య గెలిస్తే రాజీనామా ఇవ్వటానికి నిర్ణయించుకొన్నట్లూ, నిర్ణయించుకోవడమే కాకుండా రాజీనామా ప్రతిని తయారుచేసి యుంచినట్లూ, కాని సుబ్బయ్య గెలవకపోగా డిపాజిట్ కూడా కోల్పోయినందుకు తన రాజీనామాను దాఖలు చేయనట్లు నీతిపరుడై ఋజుమార్గాన నడుస్తున్న తన్ని గురించి సుబ్బయ్య ఆ జిల్లాలో ప్రచారం చెయ్యడంవల్ల మరో జిల్లాకు బదిలీకి ప్రయత్నిస్తున్నట్లు మూర్తి కాంతకు తెలియపరచాడు.

ధైర్యం చెయ్య లేనివాడు ఒక్క సారి ధైర్యం చేసినందుకూ, దానికే కొండంత నిందను సంపాదించుకొన్నందుకు మూర్తి హృదయ భారంతో తలవంచాడు. మూర్తి ఆవేదన, బాధ, అపఖ్యాతికి కారకురాలైనందుకు కాంత తల కూడా ఒంగిపోయింది.

★


# గానకళా బోధిని

వెలువడినది! అపూర్వ సంగీతగ్రంథము వెలువడినది!

By Mr. & Mrs. N. C Parthasarathy

సంగీతమును ప్రారంభమునుండి రాగాలావనలు, కల్పనస్వరముల వరకు నేర్చుకొన వారికిని, లోయర్, హైయ్యర్ గ్రేడ్ పరీక్షలకు పోవు విద్యార్థులకు శాస్త్రము. ప్రాక్టికల్ గ్రావులతోను పథకములతోను విపులముగా వ్రాయబడినది. $8\frac{1}{2} \times 5\frac{1}{2}$ (డెమ్మి 1/8) సైజులో 750 పేజిలు గల పుస్తకము. గ్లేజు కాగితముపై ముద్రింపబడిన పూర్తి క్యాలికో బైండు పుస్తకము వెల రు. 10/-లు. పోస్టేజి ప్రత్యేకము. అడ్వాన్సుతోపాటు ఆర్డరు పంపేది.

బాలసరస్వతీ బుక్ డిపో, పి. బి. నెం. 3, కర్నూలు.

మరియు

వెంకటరాం అండ్ కో, పబ్లిషర్సు అండ్ బుక్ సెలర్సు,

అన్ని బ్రాంచీలలోను. హిగిన్ బాదమ్సు అన్ని స్టాల్సులోను దొరకును.



★ పరిశీలన ★

కుష్ఠ "అమృత ఫార్మశీ" మందులు బొల్లి

వేలాదిరోగులు వాడుటకుగల ముఖ్యకారణాలు

* స్వంత లేబరేటరీలో శాస్త్రీయముగామందులు తయారై సత్వర గుణమిచ్చుట.
* మందులన్నియు కేవలము వనమూలికల సారాంశమే అగుటవలన తినుటకు హితవుగా, రుచికరముగానుండుట.
* పేదసాదలకు అందుబాటులో నుండులాగున స్వల్పధరలకే మందులందజేయుట.

అమృత ఫార్మశీ,

హెడ్డాఫీసు: చర్మరోగ చికిత్సాలయము బ్రాంచి:

మారుటేరు ★ రాజమండ్రి

పశ్చిమ గోదావరి జిల్లా. గోదావరిస్టేషనుకుఎదురుగా